

# తెలంగాణ రాష్ట్ర సేంద్రీయ ధృవీకరణ అథారిటీ



## వ్యవసాయ శాఖ, తెలంగాణ ప్రభుత్వం



## ఆవిర్భావం

2014 జూన్ 2 న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తరువాత రాష్ట్రంలో సేంద్రీయ రైతులకు తోడ్పాటుకు అందించి, సేంద్రీయ వ్యవసాయంను లాభసాటిగా చేసి, సేంద్రీయ ఉత్పత్తుల ధృవీకరణ చేయుటకై 2016 లో తెలంగాణ రాష్ట్ర సేంద్రీయ ధృవీకరణ అథారిటీను ఏర్పాటు చేయడం జరిగింది.

## సేంద్రీయ వ్యవసాయం అంటే?

మంచి యాజమాన్య పద్ధతులు పాటిస్తూ, ఎలాంటి రసాయన ఎరువులు, పురుగు మందులు, జన్యుమార్పిడి పంటలను వాడకుండా, సహజ వనరుల నుండి పోషకాలను, సేంద్రీయ ఎరువులను ఉపయోగించి పంటల సాగు చేయు విధానాన్ని సేంద్రీయ వ్యవసాయం అంటారు.

## సేంద్రీయ వ్యవసాయం వలన లాభాలు

- నత్రజని, భాస్వరం, పొటాష్, ద్వితీయ మరియు సూక్ష్మపోషకాలు మొక్కలకు అందుతాయి
- అతి ఖరీదైన రసాయన ఎరువులు, పురుగు మందుల వాడకం ఉండదు కావున సాగు ఖర్చులు తగ్గును
- మొక్కల యొక్క శారీరిక అంతర్గత కార్యకలాపాలు మెరుగుపడతాయి
- నేల యొక్క భౌతిక మరియు రసాయన లక్షణాలు వృద్ధి చెందుతాయి
- వాతావరణ కాలుష్యాన్ని నివారించవచ్చు
- ఆరోగ్యం మరియు పోషక విలువలు ఉన్న ఆహారము అందుతుంది
- జీవవైవిధ్యం పెరుగుతుంది
- భూగర్భ జలాల కలుషితాన్ని నియంత్రించవచ్చు









## సమగ్ర సేంద్రీయ యాజమాన్యం

- మంచి విత్తనం ఎంపిక (జన్యుమార్పిడి విత్తనాలు వేయరాదు)
- లోతు దుక్కి
- సరైన సమయం లో విత్తడం
- పురుగులు, తెగుళ్లను తట్టుకొనే రకాలను వాడటం
- పంట మార్పిడి
- సమగ్ర నీటి యాజమాన్యం
- సమగ్ర పోషక యాజమాన్యం
- చీడ, పీడల నివారణకు జీవనియంత్రణ పద్ధతులు, (సేంద్రియ ఎరువులు) వృక్ష సంబంధిత వ్యర్థాలు మరియు కాషాయాలు వాడటం

## సేంద్రీయ ధృవీకరణ

సేంద్రీయ ఉత్పత్తిదారులు పండించిన పంటలను ఒక నిర్దిష్ట పద్ధతిలో NPOP మరియు PGS ప్రమాణాలను అనుసరించి ధృవీకరించు ప్రక్రియను సేంద్రీయ ధృవీకరణ అంటారు.

## సేంద్రీయ ధృవీకరణ లక్ష్యం/ఉద్దేశం

- రసాయన అవశేషాలు లేని నాణ్యమైన సేంద్రీయ ఉత్పత్తులను ధృవీకరణ చేయుట.
- సేంద్రీయ ధృవీకరణ ఉత్పత్తుల వినియోగంపై ప్రజలకు అవగాహన కలిపించుట
- ఉత్పత్తిదారుల సమాచారం జాతీయ గుర్తింపు సంస్థలైన APEDA మరియు NCOF లకు తెలియచేయుట.
- NPOP మరియు PGS ప్రమాణాలకు అనుగుణంగా తనిఖీ చేసి ధృవీకరణ చేయుట

## సేంద్రీయ ధృవీకరణ సేవలు

వ్యవసాయ సంబంధిత ఉత్పత్తులు

- ఆహార ధాన్యాలు, పప్పు దినుసులు
- నూనె గింజలు
- కూరగాయలు
- పండ్లు

సేంద్రీయ ఉత్పాదకాలకు అనుమతి (బయో పెస్టిసైడ్స్ & బయో ఫెర్టిలైజర్స్)



## సేంద్రీయ ధృవీకరణ నాణ్యతా ప్రమాణాలు

- అన్ని ఉత్పాదకాలు ప్రకృతి సహమూలం మరియు సేంద్రియమై ఉండాలి.
- సహజ సిద్ధమైన ఉత్తమ పంటల యాజమాన్య పద్ధతులు
- సింథటిక్ పదార్థాలు వాడరాదు.
- జన్యు మార్పిడి పంటల విత్తనాలు వాడకూడదు.
- సమగ్ర సేంద్రీయ విధానం
- చీడ పీడల నివారణకు జీవనియంత్రణ పద్ధతులు, వృక్ష సంబంధిత కషాయాల వాడకం
- గో ఆధారిత పోషక యాజమాన్యం

## సేంద్రీయ ధృవీకరణ ప్రయోజనాలు

- వినియోగదారులకు నమ్మకం మరియు భరోసా
- సేంద్రియ ఉత్పత్తులకు డిమాండ్
- మార్కెట్లో అవకతవకల నియంత్రణ
- వాణిజ్య సరళిలో సేంద్రియ ఉత్పత్తులకు ప్రోత్సాహం
- ధృవీకరణ అనేది పారదర్శకతకు ఒక పటిష్టమైన మార్కెటింగ్ సాధనం






# సేంద్రీయ ధృవీకరణ చేయు పద్ధతి

సేంద్రీయ వ్యవసాయం చేసే రైతులు, రైతు గ్రూపులు మరియు ఉత్పత్తిదారులు సంస్థకి తగిన రుసుము చెల్లించి నమోదు చేసుకోవలెను

రైతు సేంద్రీయ క్షేత్రమును నమోదు చేసుకొనుటకు ముందు ధృవీకరణ సంస్థ అధికారులు ఆ క్షేత్రమునకు సంబంధించినటువంటి అన్ని పత్రాలను పరిశీలన చేయడం జరుగుతుంది

ఇట్టి నమోదు చేయబడిన క్షేత్రమును సంస్థ అధికారులు రైతుకు ముందస్తుగా సమాచారం ఇచ్చి తనిఖీ చేయడం జరుగుతుంది

తనిఖీ పూర్తి అయిన తరువాత నమోదు చేయబడిన క్షేత్రము మరియు చుట్టూ ఉన్నటువంటి పరిసరాలకు సంబంధించిన వివరాలను తనిఖీ రిపోర్ట్ ద్వారా ఇవ్వడం జరుగుతుంది

తనిఖీ సంఖ్య ఎన్ని చేయాలి అనే నిబంధన లేదు కానీ పరిస్థితిని బట్టి ఎన్ని తనిఖీలైన చేయవచ్చు, ముందస్తు సమాచారం లేకుండా కూడా తనిఖీ చేయవచ్చు

ధృవీకరణ అధికారి ఇచ్చిన రిపోర్టుని నిశితంగా మూల్యాంకనం చేయడం జరుగుతుంది

ఏదైనా సేంద్రీయ ధృవీకరణకు సంబంధించిన నాణ్యతా ప్రమాణాలను పాటించకపోతే సరిదిద్దుకునే అవకాశం ఉత్పత్తిదారులకు ఇస్తుంది. అది కూడా సరిచేయకపోతే సంస్థ ధృవీకరణ చేయుటకు నిరాకరిస్తుంది.

ఈ విధంగా తనిఖీ మరియు మూల్యాంకన ప్రక్రియ పూర్తయిన తరువాత ఆ క్షేత్రానికి మరియు పంటలకు ధృవీకరణ పత్రం జారీ చేయడం జరుగుతుంది.



## చివరిగా ఈ క్రింది ధృవీకరణ పత్రాలు జారీ చేయుటం జరుగుతుంది

1. స్కోప్ సర్టిఫికేట్ (Scope Certificate)
   సేంద్రీయ పంటల ఉత్పత్తులకు ఇచ్చే సర్టిఫికేట్
   - సంస్థ జారీ చేసిన స్కోప్ సర్టిఫికేట్‌కు చెల్లుబాటు ఒక సంవత్సరం వరకు ఉంటుంది.
2. ట్రాన్సాక్షన్ సర్టిఫికేట్ (Transaction Certificate)
   సేంద్రీయ ఉత్పత్తుల అమ్మకానికి ఇచ్చు సర్టిఫికేట్

## సేంద్రీయ ధృవీకరణ రుసుము

సేంద్రీయ ధృవీకరణ పొందుటకు ఎకరాకు కేవలం 1960/- రూపాయలు మొదలుకొని 25 ఎకరాల వరకు 2200/- మాత్రమే రుసుము చెల్లించవలసి ఉంటుంది. భారతదేశంలో ఏ రాష్ట్రంలోనైనా పండించిన సేంద్రీయ ఉత్పత్తులను ధృవీకరించే అధికారం తెలంగాణ సేంద్రీయ ధృవీకరణ అథారిటీకి ఉంటుంది.

### పంటల ఉత్పత్తి


(సాగుభూమి విస్తీర్ణం / వ్యక్తిగత సాగుదారులు / రైతు గ్రూపులు)

| అంశం | విస్తీర్ణం | రూపాయలు |
|---|---|---|
| ధరఖాస్తు | - | 100 |
| నమోదు | 25 ఎకరాల వరకు | 250 |
| | 26 నుండి 50 ఎకరాల వరకు | 500 |
| | 50 ఎకరాలపైన | 1500 |
| తనిఖీ | - | 1500 (ఒక రోజుకు) |
| ధృవీకరణ | - | 10 (ఒక ఎకరాకు) |
| నమూన పరీక్ష | - | 100 |

### ఉత్పత్తి దారులు / ఎగుమతి దారులు / దిగుమతి దారులు / ఉత్పాదకాలకు అనుమతి

| అంశం | రూపాయలు |
|---|---|
| ధరఖాస్తు | 100 |
| నమోదు | 2500 |
| తనిఖీ | 1500 (ఒక రోజుకు) |
| ధృవీకరణ | 5000 |
| నమూన పరీక్ష | 100 |

పరిధి ధృవీకరణ పత్రం (స్కోప్ సర్టిఫికేట్) : రూ. 1000/-
లావాదేవి ధృవీకరణ పత్రం (ట్రాన్సాక్షన్ సర్టిఫికేట్) : రూ. 500/-
పునరుద్ధరణ చార్జీలు (సంవత్సరానికి) :
1) వ్యకిగత సాగుదారులు - నమోదు చార్జీలో 75%
2) సేంద్రీయ గ్రూపులు - నమోదు చార్జీలో 50%



## PGS అంటే ఏమిటి

స్థానికంగావున్న రైతులు తమకు తాముగా స్వచ్ఛందంగా సమూహాలుగా ఏర్పడి ముందుకు వచ్చి మేము సేంద్రియ వ్యవసాయం చేయటానికి అంగీకరిస్తున్నాం అని హామీ ఇవ్వటం. దీనినే భాగస్వామ్యహామీ విధానం మరియు ప్రాతినిధ్య హామీ విధానం అంటారు.

- PGS కు ప్రాంతీయ మండలి గా ఆనలైన్ ద్వారా రిజిస్టర్ చేసుకోవచ్చు
- పంటలకు/తోటలకు PGS ద్వారా సర్టిఫికేట్ ఇవ్వబడును
- 5 (కనిష్ఠం) నుండి 50 (గరిష్ఠం) మంది రైతులు ఒక గ్రూప్‌గా ఏర్పడి అందరి తరుపున హామీ ఇవ్వటం
- ఒక గ్రూప్ ఒక గ్రామ పరిధిలో ఉంటె మంచిది
- గ్రూప్ లో ఒక్కరు నిబంధనలు అతిక్రమించిన అందరి పైనా ప్రభావం పడుతుంది.
- సర్టిఫికేట్ మొత్తం గ్రూప్ పాస్ అయితేనే వస్తుంది

## నియమాలు

- మొదటి రెండు సంవత్సరాలు ఆర్గానిక్ - గ్రీన్ సర్టిఫికేట్ ఇవ్వబడుతుంది. మూడో సంవత్సరం ఆర్గానిక్ సర్టిఫికేట్ ఇవ్వబడుతుంది,
- సంస్థ ఇచ్చిన సర్టిఫికేట్ ఏదైన కారణం వల్ల రిణ్యు కాకపోతే మరల ఆర్గానిక్ సర్టిఫికేట్ ఇవ్వడానికి 3 సంవత్సరాలు పడుతుంది.
- రైతు నమోదు చేసుకునేటప్పుడు గత మూడు సంవత్సరాల పంటలు వివరాలు, వాడిన పద్ధతుల వివరాలు ఇవ్వాలి.
- సర్టిఫికేట్ పొలానికి ఇవ్వబడుతుంది. రైతు రిజిస్టర్ చేయబడిన ప్రతి సర్వే నెంబర్ లో ప్రతి పంట కాలంలో ఏ పంట వేసారో, ఏమేమి పద్ధతులు పాటించారో రికార్డులో రాయాలి.
- ఒక రైతు ఒకే సర్వే నెంబర్ లో కొంత భాగం మాత్రమే సేంద్రియంగా చేసినచో, రెండవ సంవత్సరం లోపు మొత్తం సేంద్రియంగా మార్చుకోవాలి
- అమ్మకాలు జరిపేటప్పుడు రైతు కొనుగోలు దారునకు లావాదేవి సర్టిఫికేట్ ద్వారా బదిలీ చేయాలి
- సర్టిఫికేట్ పొందిన పొలంలోని ఉత్పత్తిని విడిగా మూర్చి విడిగా ప్రాసెస్ చేసి ప్యాక్ చేసుకోవాలి
- ఒక పంటకాలంలో రిజిస్టర్ చేసుకొని, సర్టిఫికేట్ పొందిన మేరకే అమ్ముకునే అవకాశం వుంటుంది.



PGS-INDIA GREEN PGS-INDIA ORGANIC Jaivik Bharat

TELANGANA STATE ORGANIC CERTIFICATION AUTHORITY HYDERABAD


**డా. కె. కేశవులు** Ph.D

సంచాలకులు


# తెలంగాణ రాష్ట్ర సేంద్రీయ ధృవీకరణ అథారిటీ

## వ్యవసాయ శాఖ, తెలంగాణ ప్రభుత్వం


ప్రధాన కార్యాలయం, 5-10-193, మొదటి అంతస్తు, హాకా భవన్, పబ్లిక్ గార్డెన్స్ ఎదురుగా, హైదరాబాద్

**ఫోన్: 040-23235939. మెయిల్**: tsscadir@gmail.com / tsscaorganic@gmail.com,

**వెబ్ సైట్ :** www,tssoca.telangana.gov.in